విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, మే 2024

నీటి సమస్య రానివ్వద్దు



విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: వేసవిలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. గ్రామాల్లో నీటిసమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కుందూనదిలో నీరు ప్రవహిస్తూ ఉంది. మరో 10 రోజుల వరకు నీటి సమస్య ఉండదని కార్యదర్శులు సభకు తెలియజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని ప్రణాళికను రూపొందించుకొని నీటి సరఫరా ఉన్నప్పుడే నీటి నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని ఈవోపీఆర్డీ మహీంద్రారెడ్డి కోరారు.ఆయా శాఖల అధికారుల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏపీవో రవిప్రకాష్, వైద్యాధికారులు విజయదుర్గ, అపర్ణ, రాబర్ట్ కెనడి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, బాలిరెడ్డి, పెద్దపేరయ్య, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

విశాలాంధ్ర- కొత్తపల్లి: ఉపాధి పనులు చేస్తూ చాతిలో నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలి పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు కూలీలు కలిసి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కొత్తపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని సింగరాజుపల్లికి చెందిన తుట్టె పోగు వెంకటేశ్వర్లు (73) అనే ఉపాధి కూలీ శుక్రవారం ప్రతిరోజు లాగానే గ్రామంలో జరుగుతున్న కుంటలో పూడిక తీత పనులకు వెళ్లారు. అయితే పనిచేస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఉన్న ఫలంగానే కుప్పకూలిపోయాడు. దీంతో గమనించిన కూలీలు అతన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుటుంబానినికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, కూలీలు కోరారు.

టీడీపీకి మద్దతు తెలిపిన బలిజ సంఘీయులు

విశాలాంధ్ర-నంద్యాల : వైసీపీ విధి విధానాలు నచ్చకే టీడీపీలో చేరానని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా. రవికృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, ఏవీఆర్ ప్రసాద్,వర్ధంశెట్టి రాజారామ్, నంద్యాల బలిజ సంఘం మాజీ అధ్యక్షులు రంగయ్య, మాజీ ఎంపీపీ తిరుమలేష్, పాణ్యం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బలిజలకు సముచితస్థానం కల్పించిన పార్టీ టీడీపీయేనన్నారు. 20ఏళ్లలో ఆర్యవైశ్య, బలిజ సామాజిక వర్గాలకు అన్యాయం జరిగిందని, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కడం లేదన్నారు.

టీడీపీ సీనియర్ నాయకులు మృతి

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని ముత్యాలపాడుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు బాచుపల్లి లింగన్న(80) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు.విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు లింగన్న మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబీకులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచు లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి, ఇండ్ల రమణారెడ్డి, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

జన సందోహం మధ్య గంగుల రోడ్ షో

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని జీనేపల్లెలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రరెడ్డి చేపట్టిన రోడ్ షో జన సందోహం మధ్య సాగింది. యువకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. జీనేపల్లె వాసులు ద్విచక్ర వాహన ర్యాలీతో గంగులకు స్వాగతం పలికారు. వణికందిన్నె, పార్వతిపురం, రాజానగరం, గాంధీనగరం, గుంప్రరమాన్‌దిన్నె, ఎర్రగుంట్ల, వెంకటాపురం, వీరారెడ్డిపల్లె, కోటపాడు, కామినేనిపల్లి, తదితర గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి గంగుల రోడ్డుషో కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు పంటలకు సాగునీరు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. అబద్ధాల ప్రచారం నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఆళ్లగడ్డను నంద్యాల, ప్రొద్దుటూరుగా తీర్చిదిద్దేందుకు పాటుపడతానని గంగుల హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 2 ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చీమల అనూష రమేష్ రాయల్, వనికెందిన్నె సర్పంచు చిన్నమయన్న, మద్దిలేటి, మందాల రాధిక శివారెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యం

విశాలాంధ్ర-నందికొట్కూరు : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని అప్పుడే పేదవారి ఇంట్లో ఇంటింటా సౌభాగ్యం ఉంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ పేర్కొన్నారు. శుక్ర వారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు బ్యాంకు లేని మతోన్మాద బీజేపీతో టిడిపి పొత్తు పెట్టుకుని రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పూనుకుందన్నారు. ఇంకోపక్క వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పాలన్నారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.ఎస్.ఆర్.నగర్ 5వ వార్డు ప్రజలు స్వచ్ఛందంగా తోగురు ఆర్థర్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అజీజ్, అహమ్మద్, నూర్, రసూల్, ముజాకీర్, జావిద్, షాహిద్, మునీర్, షాకీర్, ఇర్ఫాన్, రఫీ, సమద్, రిహాన్, కాజా,తదితర 5వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశమివ్వండి



విశాలాంధ్ర-అవుకు: సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశమివ్వాలని వైసీపీముఖ్య నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని కొండమనాయునిపల్లిలో చల్ల విగ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాధ్యంలోని ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి రానున్న ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, చల్లా అభి మానులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపు అభివృద్ధికి మలుపు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: అధికారపార్టీ వైసీపీని మరో సారి గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ ఆ పార్టీ నాయకులు సిద్ధార్థరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్ర మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బోడెమ్మనూరు, పుచ్చకాయలపల్లె గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పోచా వెంకటరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి, ముస్నాని శివానందరెడ్డి, కొట్టాల భాస్కర్ రెడ్డి, చెన్నూరు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుగ్గన హ్యాట్రిక్‌కు కోట్ల అడ్డుకట్ట వేసేనా..!

▶ నాయకులు వలస పోతున్న అభివృద్ధిపై ఆశతో బుగ్గన ▶ కోట్ల అభిమానం గెలిపించేనా..!



అవినీతి ఆరోపణలు లేని కోట్ల

విశాలాంధ్ర-డోన్ రూరల్: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు కుటుంబాల రాజకీయ దిగ్గజా లు పోటీ చేస్తున్న తరుణంలో డోన్ నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2014- 2019 ఎన్నికల్లో విజయం సాధించిన బుగ్గన రాజారెడ్డి 2024 ఎన్నికలలో కూడా విజయభేరి మోగించి హ్యాట్రిక్ సాధించాలని ఎదురుచూస్తున్నారు. అధికారపార్టీలో మంత్రిగా పనిచేసినప్పుడు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని చూసిన నియోజకవర్గ ప్రజలు ఈఎన్నికల్లో తనకేపట్టం కడతారని ప్రజలపై ఆశలు పెట్టుకున్నారు. తన నుండి లబ్ధి పొందిన కొందరు నాయకులు అధికారపార్టీని వీడి టీడీపీలో చేరిన పట్టు సడల కుండా తాను చేసిన అభివృద్ధిని గ్రామ గ్రామాల్లో ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో ముందు వరసలో ఉన్నారు. తమ పార్టీకి ప్రజలే అసలైన కార్యకర్తలు, నాయకులని ప్రసంగిస్తూ తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో పనిచేసిన కార్యకర్తలకు మహర్దశఉంటుందని భరోసా ఇస్తూ ముందుకు కొనసాగుతున్నారు.

దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నాటి ఉమ్మడి రాష్ట్రంలోనే అవినీతి ఆరోపణలు లేకుండా ముఖ్యమంత్రిగా పని చేసి రాజకీయం నడిపిన కుటుంబం నుండి వచ్చిన కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి డోన్ నుండి పోటీ చేస్తుండడంతో ఉత్కంఠ మొదలైంది. మొదటి నుండి ప్రజలలో సౌమ్యుడన్న పేరు కోట్లకు ఉండడం, నియోజకవర్గంలో కోట్ల కుటుంబానికి గ్రామాల్లో ప్రత్యేక వర్గం ఉండడం, కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన బుగ్గనకు గట్టి పోటీ ఎదుర్కోవలసి వస్తుంది.దీనికి తోడు కేఈ, ధర్మవరం సుబ్బారెడ్డి వర్గాలు కలిసి పనిచేస్తుండటంతో కోట్ల విజయానికి అవకాశాలు మెండుగా ఉన్నట్లు ఆపార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఎలాగైనా బుగ్గన హ్యాట్రిక్ విజయానికి కోట్ల రాకతో బ్రేక్ పడనుందని కోట్ల అభిమానులు ఎదురు చూస్తున్నారు.మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికలలో విజయం ఎవరిని వరిస్తుందోనని అటు వైసీపీ ఇటు టీడీపీ అభిమానులు చర్చించు కుంటున్నారు.

బాబును నమ్మితే భవిష్యత్తు అంతా చీకటే -ఎమ్మెల్యే శిల్పా రవి

విశాలాంధ్ర-నంద్యాల: చంద్ర బాబు కూటమి అబద్ధాల పుట్టఅని రాష్ట్ర ప్రజలు బాబును నమ్మితే అంతా చీకటి అవుతుందని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 28వవార్డులో వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ పాంషావలి ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి కుమారుడు జనార్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో బాబు ఎప్పటిలాగే తన మార్కులు ప్రతిబింబించేలా అసత్యపు హామీలను పొందుపరిచారని, ఇక చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మితే భవిష్యత్తు చీకటిమయమవుతుందన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో తాము చేయబోయే హామీలు మాత్రమే పొందుపరిచామని, సాధ్యం కానివి అందులో ఏ ఒక్కటీ లేవన్నారు. సీఎం జగనన్న విజయమే తమ లక్ష్యంగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నామని, ప్రతి చోట వైఎస్ఆర్సిపికి బ్రహ్మరథం పడుతున్నారని కచ్చితంగా ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరవేస్తామని ధీమావ్యక్తం చేశారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబునిసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైసీపీ నాయకులు రత్నబాబు చౌదరి, వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కామ్రేడ్ అతుల్ కుమార్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : జాతీయ స్థాయిలోవిద్యార్థి.. యువజన రైతు ఉద్యమాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో అతుల్ కుమార్ చిత్రపటానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబాఫకృద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాముడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనారస్ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాల్లో దశాబ్దాలు పాటు అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ తార జువ్వల ఎదిగిన నాయకుడు అతుల్ కుమార్ అంజన్‌ని కొనియాడారు. కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్లమెంటు సభ్యులుగా, సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు ఉద్యమాలు నిర్వహిస్తూ జాతీయస్థాయిలో రైతు సమస్యలపై అన్ని రైతు సంఘా లను కలుపుకొని కిసాన్‌సంగ్ జాతీయ అధ్యక్షుడుగా పనిచేస్తూ దేశంలో ఎన్ని భాషలు ఉన్నాయో అన్ని భాషలలో అనర్గళంగా మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు తీరనిలోటని ఆయన మృతి పట్ల నంద్యాల సీపీఐ జిల్లా సమితి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంతాపం తెలియజేస్తూ ఆయన ఆశయాలను కొన సాగేందుకు పార్టీ ప్రజా సంఘాలు రైతు నాయకులు కొనసాగించాలని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులుఏ.సురేష్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణుకుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి ఎరిసామి, నాయకులు అంజి,హరి, పవన్, మహేశ్వర, కృపాకర్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభంజనంలో కూటమి తుడిచిపెట్టుకు పోవడం తథ్యం

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్రంలో వీస్తున్న ఫ్యాన్ గాలికి, జగనన్న ప్రభంజనానికి కూటమి పార్టీలు తుడిచి పెట్టుకుపోవడం తథ్యమని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పాండురంగాపురంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యర్రబోలు పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు వివరించారు. రాష్ట్రంలో ఎటు చూసినా జగనన్న ప్రభంజనం ఉందని, ఫ్యాన్ గాలికి కూటమి పార్టీలు తుడిచిపెట్టుకు పోతాయని, వైనాట్ 175 అనే నమ్మకం నిజం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగాశిల్పారవి, ఎంపీగా పోచాల ఫ్యాన్ గుర్తుపై అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అప్పిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి, బసవ పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రస్తుతంరెడ్డి, రవీంద్రారెడ్డి, శేషిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కల్లూరు రామలింగారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి-బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, న్యాయం జరుగుతుందని బీసీ ఇందిరమ్మ అన్నారు. శుక్రవారం మండలం లోని బెలుం,బెలుంసింగవరం, మీర్జాపురం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి మద్దతుగా ఆమె విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు బిసి ఇందిరమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏగ్రామానికెళ్లిన టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే కనబడుతుందన్నారు. బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు వివరించారు.ప్రచారంలో బెలూం టీడీపీ నాయకులు రాఘవరెడ్డి,హుసేని, వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్‌ఐసి చిన్నపురెడ్డి, వేణు, తిమ్మారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

జగన్ అప్పుల అప్పారావ్...!

- ఆయనొస్తే ప్రజల భూములు లాక్కుంటాడు
- సండే ఎమ్మెల్యేకు సెలవు ఇవ్వండి
- పసుపు జెండాను ఎగరేయండి
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర - నంద్యాల : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల భూములను లాక్కోవాలని జగన్ మోహన్ రెడ్డి చూస్తున్నారని, తిరిగి జగన్ గెలిస్తే రాష్ట్రం సర్వనాశన మేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. శుక్రవారం నంద్యాల పర్యటనలోభాగంగా రాణి, మహారాణి థియేటర్ దగ్గర ఏర్పాటు చేసిన యువగళం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులతో ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం అప్పుల పాలయిందని,జగన్ అప్పుల అప్పారావుగా మారి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఆంధ్రరాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్నారన్నారు. వైసీపీ పాలనలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సండే ఎమ్మెల్యేకు సెలవు ఇవ్వండని, పసుపు జెండాను ఎగరేయండి, ఆగిన పనులనన్నిటిని పూర్తిచేస్తామని, ఆ బాధ్యత నేను తీసుకుంటన్నారు. తెలుగుదేశం, జనసేన అధికారంలోకి రాగానే 100 రోజుల్లో గంజాయిని రూపు మాపుతామన్నారు. తాను యువగళం పేరుతో పాదయాత్ర చేసినప్పుడు రాయలసీమకు మిషన్ రాయలసీమ ఇచ్చామన్నారు. మిషన్ రాయలసీమ పేరుతో కర్నూలు ఉమ్మడి జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా, ఆటో మోటివ్, ఎలక్ట్రికల్ గుడ్స్ హబ్‌గా మారుస్తామన్నారు.పరిశ్రమలు తెస్తామన్నారు. పాడి పరిశ్రమను అద్దుకుంటామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే మొదటి సంతకం చేయడంతో పాటు దశల వారీగా పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతకు భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చేవరకు నెలకు 3 వేలు నిరుద్యోగభృతి కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది మొదటిసారిగా ఓటు వేయబోతున్నారని, మళ్లీ జగన్ గెలిస్తే గోవిందా..గోవిందానేనని ఆలోచించి ఓటేయాలని ఆ ఓట్లన్ని కూటమికి వేయాలని కోరారు. వచ్చేది ఎన్డిఏ కూటమేనని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఏఏ వలన మైనార్టీలు భయపడవద్దని, మైనార్టీల భద్రతకు చంద్రబాబు బాధ్యత తీసుకుంటారన్నారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి శబరి, అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌లను గెలిపించాలని లోకేష్ కోరారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, వాహీద్‌హుస్సేన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అకస్మాత్తుగా ప్రత్యక్షమైన వైసీపీ ఎంపి అభ్యర్థి పోచా



విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని పలు గ్రామాల్లో వైసీపీ ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి శుక్రవారం అకస్మాత్తుగా ప్రత్యక్షం అయ్యాడు. దీంతో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఆశ్చరానికి గురయ్యారు. మండలం లోని చిన్నబోధనం,పెద్దబోధనం, మద్దూరు, బ్రాహ్మణపల్లె, చాగలమర్రి, చింతల చెరువు, పెద్దవంగలి, శెట్టివీడు, గొడెగనూరు, ముత్యాలపాడు తదితర గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు.గత ఐదేళ్లు పూర్తి కావస్తున్న ఎంపిగా ఎలాంటి సమావేశాలకు గాని,ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కాని ఎంపి,మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎంపి అభ్యర్థి గా పోటి చేస్తున్న వైసిపి ఎంపి అభ్యర్థి పోచా గ్రామాల్లో ఒక్కసారిగా కనిపించడంతో అవాక్కయ్యారు.ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి కార్యకర్తలు,నాయకులతో చర్చించి సమిష్టిగా,సైనికులుగా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి,ఎంపిగా తనను ప్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

అర్చకులకు న్యాయం చేస్తాం-టీడీపీ అభ్యర్థి కోట్ల

విశాలాంధ్ర-డోన్ రూరల్: నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డిని బ్రాహ్మణ సంఘం సభ్యులు కలిసిన సందర్భంగా కోట్ల మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణులకు అపర ఖర్మ బ్రాహ్మణ భవనం, ఇంటి నివేష స్థలాలు, ఇంటి నిర్మాణం, ప్రైవేట్ ఆలయాల అర్చకులకు వేతనం మంజూరు చేయిస్తామని తెలిపారు. అనంతరం కోట్ల దంపతులకు సంఘ సభ్యులు వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court W.P.(Civil) No.538 of 2011(Public Interest Foundation & Ors Vs. Union of India & Anr)

Name of the address of the Candidate **DESAI GOUSE DESAI** S/o Late KHADER DESAI D, Aged 55 Years, resident of H.No.38-162, Minchin Bazar, Kurnool, Kurnool District, A.P. (Old address) & H.No.38- 2-280, Minchin Bazar, Kurnool, Kurnool District, (Present Address) Pin.518001, Andhra Pradesh.

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) (CPI (M)**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH**

Name of constituency : **138-PANYAM ASSEMBLY CONSTITUENCY,**

I **DESAI GOUSE DESAI** (Name of candidate, a candidate for the above Mentioned Election, declare for Public information the following my criminal antecedents): (A) Pending Criminal Cases.

SI. No.	Name of Court	Case No. and dated	Status of case	Section(s) of Acts Concerned and Brief Description of Offence(s)
1.	Crime No.51/2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist.	SC. No. 137/2016 Dt. 25-11-2023	Case on Court Trail	U/Sec.353, 354, 506, 509 r/w 34 IPC Kurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc.,
2.	Crime No.172/2019 of Kurnool II Town PS, VI Addl. Dist. Sessions Judge Cum SC ST Court, Kurnool	SC/ST/SC No.163/ 2020	Case on Court Summon	U/Sec.447, 506 r/w 34 IPC & Sec.3(i)(r), 3(1) (s) SC ST (POA) Act Allegation against mecriminal trespass, crl. intimidation, abuse in the name of caste in public etc.,
3.	Crime No.393/2020 of Kurnool II Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	C.C. No.1576/ 2021 Dt. 27-7-2021	Case on Court summons	U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc.,
4.	Crime No.414/17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	CC 238/2018 27-11-2018	Case on Court summons	U/Sec.143, 188, 341, 353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly, disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc.,

(B) Details about Cases of convocation for criminal Offences

Sl	Name of Court and Date(s) of Order (s)	Description of Offence(s) and Punishment imposed	Maximum Punishment imposed
1	Nil	Nil	Nil

Sd/- DESAI GOUSE DESAI, MLA Contesting Candidate, 138- PANYAM ASSEMBLY CONSTITUENCY,

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, మే 2024

రాష్ట్ర, దేశ భవిష్యత్తు కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - తుగ్గలి / మద్దికేర: రాష్ట్రంలో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీలు కేంద్రంలో నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు వంత పాడుతున్నాయని, అధికార దాహంతో కుర్చీ కోసం పాకులాటలే తప్ప రాష్ట్ర అభివృద్ధి, దేశ ప్రగతి పట్ల వీరికి ఏమాత్రం పట్టలేదన్నారు. శుక్రవారం తుగ్గలి మండల పరిధి లోని రామలింగాయపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి ఆవుల శేఖర్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి నభిరసూల్, మండల కార్యదర్శి సుల్తాన్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఉమాపతి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు రాంపల్లి, చిరంజీవి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్, జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు, నాయకులు సుదర్శన్, శ్రీనివాసరావు, రామాంజనేయులు, నర్సప్ప, ఎల్లప్ప, మాబుపీరాలు కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మద్దికేర మండల పరిధిలోని మదనంతపురం, బసనేపల్లి, అగ్రహారం గ్రామాలలో సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రామచంద్రయ్య ఎన్నికల రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు కొట్లాడుకుంటూనే కేంద్రంలో ఈ రెండు పార్టీలు మోడీ పంచన చేరి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకోవాలంటే ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండుసార్లు అధికారం చేపట్టిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేకపోయారన్నారు. ప్రజల మధ్య విభజన తెచ్చి మతోన్మాద హింస రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరాచక, విధ్వంసక, నిరంకుశన పాలన సాగిస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతుందని వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల రంగాల అభి వృద్ధి ఆటకెక్కించారన్నారు. రాష్ట్రం, దేశం బాగుపడాలంటే ఇండియా కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు పత్తికొండ నియోజకవర్గం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలికి గుర్తుకు ఓ ఓటు, కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని ప్రజలను అభ్యర్థించారు. రోడ్‌షో కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, కాంగ్రెస్ నాయకులు నర సింహులు, సీపీఐ మండల కార్య దర్శి నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి రవి, సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, జి.రంగన్న, యు.కారుమంచి, విరుపాక్షి, రైతు సంగం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, సీపీఐ సీనియర్ నాయకులు వలిబాష, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్‌బాష, ఉపా ధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ మండల కార్యదర్శి పాపన్న, మదనంతపురంశాఖా సేకరిట్రీ అనుమన్న, ప్రజా నాట్యమండలి బృందం, సీపీఐ సీనియర్ నాయకులు వర్మ, నాగిరెడ్డి ఉరుకుంద, బొజ్జన్న పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి - ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విద్యార్థుల ప్రాణాలతో తల్లిదండ్రులు డబ్బులతోటి ఆటలాడుతున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో నగరంలో ఉన్నటువంటి నారాయణ విద్యాసంస్థలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్న గదులకు వెళ్లి ధర్నా నిర్వహించి, కళాశాల నుంచి విద్యార్థులను ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎండల తీవ్రత ఎక్కువవుతున్న నారాయణ విద్యాసంస్థలు మాత్రం అక్రమంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తరగతులు నిర్వహిస్తా ఉన్నారన్నారు. నారాయణ పాఠశాలల్లో కూడా చాలావరకు అక్రమ అడ్మిషన్లు నిర్వహించుకుంటున్నారని పాఠ్యపుస్తకాలను అమ్ముకుంటా ఉన్నారని దీంతో పాటు ఇంకా భవన నిర్మాణం పూర్తి కాకున్న అక్రమంగా బ్యానర్లు వేసుకొని అడ్మిషన్లు నిర్వహించుకుంటూ ఉన్నారని అటువంటి నారాయణ పాఠశాలలను నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంత

జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో)కానీ ఇంటర్మీడియట్ అధికారులు ఆర్ఐఓ, డీవీఈవో ,కానీ ఏమాత్రం చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు కానీ విద్యాశాఖ అధికారులు కానీ నారాయణ పాఠశాలలు కళాశాలలపై తక్షణ చర్యలు చేపట్టి వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పరిస్థితుల్లో ఆర్ఐవో ఆఫీస్ ను, డీఈఓ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి.అశోక్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మౌలాలి, దుగ్గన్న, సూరి, షఫీ, కృష్ణ, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి జమీలా బేగం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సయ్యద్ జమీలా బేగం తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ సమక్షంలో ఆమె టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ భరత్ ఆమెతో పాటు 22వ వార్డుకు చెందిన మహిళలు, యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జమీలా బేగం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టీజీ భరత్ లాంటి విజన్ ఉన్న నాయకుడితోనే కర్నూలు ప్రజలకు సరైన సంక్షేమం, అభివృద్ధి ఉంటుందన్నారు. కర్నూల్లోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టీజీ భరత్ కృషి చేస్తారన్న నమ్మకం తనకుందన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, మోయిన్ బాషా, తదితరులు పాల్గొన్నారు. నగర జంగం, లింగాయత్ సంఘం నాయకులు వైసీపీ నాయకులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూర్తి మద్దతు తెలిపారు.

వైసీపీకి సిటీ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మద్దతు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్‌కు కర్నూలు సిటీఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతును తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఎస్వీ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ఫోటో, వీడియోగ్రాఫర్స్‌కు అండగా ఉందని, కచ్చితంగా వైసిపికే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. ఏఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ తాను ఐఏఎస్‌గా స్వచ్ఛంద పదవి విరమణ చేసి రాజకీయాల్లోకి సేవ దృక్పథంతో వచ్చానని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యం అని వివరించారు.

వైసీపీ నగర జంగం, లింగాయత్ సంఘం మద్దతు : నగర జంగం, లింగాయత్ సంఘం నాయకులు వైసిపి నాయకులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్ కార్యాలయం నందు కలిసి వైసిపికి పూర్తి మద్దతు తెలిపారు.

వైసీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్థానిక వైసీపీ కార్యాల యంలో వైసీపీ ఎమ్మిగ నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీల కంఠల సమక్షంలో నందవరం మండలం నాగల దిన్నె గ్రామం వైసీపీ నాయకులు తిమ్మప్ప, ప్రభాకర్, శరత్, రమేష్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నుండి సుమారు 300 మంది వైసీపీలో చేరడం జరిగింది. ఎమ్మిగనూరు మండలం కడివెల్ల గ్రామ వైసీపీ నాయకులు మాజీసర్పంచ్ కృష్ణ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సుమారు 100 మంది పార్టీలో చేరడం జరిగింది. మల్కాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు బీఆర్ బసిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సుమారు 30 మంది వైసీపీలో చేరడం జరిగింది.

అతుల్ కుమార్ అంజన్ మృతి పార్టీకి తీరని లోటు - పి. రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్రనేత, ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ మృతి పార్టీకి తీరని లోటు అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, చేతి వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్‌లు తెలిపారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అతుల్ కుమార్ అంజన్ దీర్ఘకాలిక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించడం బాధాకరమన్నారు. అతుల్ కుమార్ విద్యార్థి దశ నుంచే పోరాట యోధుడిగా పనిచేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య, కార్మిక సంఘ నాయకుడుగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం, వ్యవసాయ, రైతాంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన సమకాలిన రాజకీయ అంశాలపై అధ్యయనం చేసి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిం దేనని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసు లను అమలు చేయాలని గట్టిగా తమవాణిని నినదించారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, రంగన్న, కారు మంచి, విరుపాక్షి, దేవనకొండ మండల కార్యదర్శి నరసారావు, జిల్లా సమితి సభ్యులు గురు దాస్, కారన్న, నాగేంద్రయ్య, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, వెంకట రామిరెడ్డి, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు వెంకట రాముడు, శివయ్య, వాసు, తిమ్మగురుడు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కర్నూలులో : సీపీఐ జాతీయ కార్యదర్శి, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మరణం సీపీఐకి,రైతు ఉద్యమాలకు తీరనిలోటని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ అధ్యక్షతన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగాఅతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగరకార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, విద్యార్థి, యువజన సంఘం నాయకులు శ్రీని వాసులు, సోమన్న, బీసన్న,బాబయ్య, రైతు సంఘం నాయకులు సురేంద్ర, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూర్‌లో : స్థానిక సీపీఐ కార్యాలయంలో అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్‌కి ఘన నివాళులు అర్పించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బజారి, తాలూక అధ్యక్షులు వీరేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, నరసింహులు, రవి, దుర్గన్న, జీవరత్నం, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించండి

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు నియోజకవర్గం ప్రజలు హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ సీపీఐ, సీపీఎం నియోజకవర్గం అభ్యర్థి ఆరకట్ల నవీన్ కిషోర్, కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణలు కోరారు. శుక్రవారం హొళగుందలో మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటారని, అందుకోసం నియోజకవర్గం ప్రజలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి , ఆలూరు నియోజకవర్గం అభ్యర్థికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హస్తం గుర్తుకి రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, మారెప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాంజనేయులు ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం మండల కార్యదర్శిలు రంగన్న, నాగరాజు, కృష్ణ, నాయకులు సలాం, ఇనాయతుల్లా, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి రామచంద్రయ్యను గెలిపించండి

విశాలాంధ్ర-పత్తికొండ: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే పేదల పెన్నిధి, ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి రామచంద్రయ్యను గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న, సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని అటికెల గుండు, నలక దొడ్డి, దూదే కొండ సమీప ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం హొసూరు గ్రామంలో విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇండియాకూటమి అభ్యర్థులను గెలిపించినట్లయితే జిల్లాలో 106 చెరువులకు నీళ్లు నింపడం జరుగుతుందని,పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి తో పాటు, సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, పందికోన శాఖా కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్, జోహారాపురం కాశి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టని అధికార, ప్రతిపక్షాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ప్రజల కష్టాలు తీరుస్తానని పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయి అన్నారు. గురువారం ఆయన నగరంలోని విట్టల్ నగర్, తారకరామ్ నగర్, కృష్ణానగర్ లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా విట్టల్ నగర్ లో రోడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. వర్షం వస్తే చిత్తడిగా మారి ప్రజలు అష్ట కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. తారకరామ్ నగర్ లో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద లోతట్టుగా ఉండడంతో వర్షం వచ్చిన ప్రతి సారి వర్షపు నీరు ఆగి చిన్నపాటి చెరువును తలపిస్తోందని ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులను ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందన్నారు. కృష్ణానగర్‌లో కూడా తాగునీరు రోజు మార్చి రోజు వస్తున్నాయన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సి వస్తుందని, గతంలో సిపిఎం ఎమ్మెల్యేగా గఫూర్ హయాంలో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నగరంలో ఎలాంటి నీటి కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్ రాధాకృష్ణ, రాష్ట్ర నాయకులు జి. రామన్న, జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, వై నగేష్, ప్రసాద్ శర్మ, నగర నాయకులు సాయిబాబా, వెంకట్, యేసు, రాఘవేంద్ర, అబ్దుల్లా, లక్ష్మన్న, హుస్సేన్, రంగప్ప, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర- కర్నూలుసిటీ : స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకుండా, దేశ ప్రజల మధ్య విచ్ఛిన్నకర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచ కుయుక్తులు పన్నుతున్న బీజేపీని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, మాజీ జిల్లా కార్యదర్శులు ఎస్ మునెప్ప, రామకృష్ణారెడ్డిలు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ పథకావిష్కరణ కార్యక్రమం నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి ముందుగా ఏఐవైఎఫ్ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. మునెప్ప శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని యువకులందరికీ ఎలాంటి అసమానతలు లేకుండా విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు కొనసాగిస్తుందన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలకులు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందయ్యా అన్నారు 2014 ఎన్నికలకు ముందు బిజెపి ప్రభుత్వానికి అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన నరేంద్ర మోడీ పది సంవత్సరాలు గడుస్తా ఉన్న ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కారు చౌకగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్తూ దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషించే విధంగా తన విధానాలు ఉన్నాయని ఉద్యోగ కల్పన కోసం పోరాడే నాయకుల పైన దేశద్రోహులంటూ ముద్ర వేసి దేశంలో ఉన్న యువకుల మధ్య మతం పేరుతో చిచ్చులు పెడుతూ మరొకసారి అధికారంలోకి రావాలని తహతహలాడుతున్నారన్నారు. బీజేపీ, దానికి మద్దతిస్తున్న, వైసిపి, టిడిపి, జనసేన, పార్టీలను ఓడించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని యువకులందరూ పనిచేయాలని వారు పిలుపు నిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా నాయ కులు రామాంజనేయులు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు రాజశేఖర్, హుస్సేన్ బాష, ఖాసీం, చిన్న, మధు, శీను, శివన్న, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ పాల్గొన్నారు.

పత్తికొండలో.. అఖిల భారత యువజన సమాఖ్య 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణంలో ఏఐవైఎఫ్ పతాకాన్ని మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కారన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, గురుదాస్, వెంకటరామిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు ఉపేంద్ర, రవి, హనుమంతు, హరీష్, భగవాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-వెల్దుర్తి: సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కూటమి శక్తులనుఓడించాలని, ఇండియా కూటమి తరపున పత్తికొండనియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాల సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కలుగొట్ల, సిద్ధనగట్టు, లింగాలపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి, ఎంపీ అభ్యర్థి కర్నూలు రాంపుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, చిన్నమాదులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధిని చూడండి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కర్నూలును అభివృద్ధి చేసి చూపిస్తామని కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీజీ రాంపుల్లయ్య యాదవ్ గారు తెలియజేశారు. శుక్రవారం ఉదయం కర్నూలు నగరం నందలి ఎనిమిదో వార్డు దండేగేరి నందు లక్కీటు పీజీ రాంపుల్లయ్య యాదవ్ గారు మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని భాష గారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే కర్నూలును అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. రాంపుల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ మమ్మల్ని గెలిపిస్తే తాగునీటి కోసం కర్నూలు ప్రజలు పడుతున్న ఇబ్బంది రీత్యా 2వ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు కట్టించి కర్నూలు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామని, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీలు కొత్తవి నిర్మిస్తామని, భరోసా కల్పించారు. అనంతరం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ జిలాని భాష గారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓట్లు వేసి రాంపుల్ల యాదవ్ గారిని మరియు మమ్ములను గెలిపిస్తే కర్నూలు అభివృద్ధి త్వరితగతిన జరుగుతుందని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ గుప్త జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత కాంగ్రెస్ నాయకులు లోకనాథ్ యాదవ్, ప్రదీప్ యాదవ్, షేక్ మాలిక్ భాష మొదలుగు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే - టీ.వీరేష్

విశాలాంధ్ర-ఆదోని టౌన్: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మాజీ ఏవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టీ వీరేష్ అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్ 65వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాలు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.గిరిమల్లప్ప ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయం వద్ద టీ వీరేష్ జెండా ఎగురవేసిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో సంవత్సరం ఎన్ని కలకు ముందు ఏడాదికి కి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ నిరుద్యో గులను మోసం చేశారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత మేధస్సు దేశానికి చాలా అవసరమన్నిరు. ఎంతో నైపుణ్యం కలిగిన భారత యువత పక్క దేశాలకు వెళ్లి తమ మేదస్సును ఖర్చుచేసి ఆ దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శిలు ఎ.విజయ్ ఎస్.కుమార్ స్వామి, ఏఐటీయుసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వైటి భీమేష్, బి.ఎంకన్న, ఏఐవైఎఫ్ పట్టణ, మండల అధ్యక్షులు కే.రమేష్ జి.అంజిత్ గౌడ్, ఏఐవైఎఫ్ నాయకులు బాలకృష్ణ, ఉరుకుందు, లింగప్ప, డేవిడ్ బాలు తదితరులు పాల్గొన్నారు..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 04, మే 2024

వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు పేద ప్రజలకు వరాలు

విశాలాంధ్ర-సి.బెళగల్: గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు పేదలకు వరాలు అని వైయస్సార్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం సిబెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి వచ్చిన వైయస్సార్ పార్టీ నాయకులు కోడుమూరు నియోజకవర్గ వైసిపి పార్టీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ మరియు కర్నూలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి బి.వై రామయ్య కోట్ల హర్ష, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, మనీ గాంధీలు గ్రామంలోని చెన్న సోమేశ్వర స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆ గ్రామ వైసీపీ నాయకులు వారిని గజమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కొరకు అనేకసార్లు పథకాల అమలుకై బటన్ నొక్కాడని కావున ఆ రుణం తీర్చుకునేందుకు ప్రజలంతా వైసీపీకి ఓట్లు వేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం గా చూడాలని సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. అలాగే జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు మరింతగా లబ్ధి చేకూరే విధంగా ఉందని గతంలో ఇచ్చిన హామీలను పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని కోడుమూరు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా సాగునీరు, త్రాగునీరులకు ఇబ్బంది పడకుండా రానున్న రోజుల్లో ప్రణాళిక ప్రకారం ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని నాయకులు అన్నారు. చంద్రబాబు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయాలని మళ్లీ చూస్తున్నాడని కావున జాగ్రత్తగా ఉండి గతంలో అనేక సార్లు మోసం చేసిన చంద్రబాబుకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ డబ్బులు ఇంటి దగ్గరికి అందిస్తుండడంతో అది చూసి చంద్రబాబు ఓర్వలేక కేసులు వేశారన్నారు. ప్రజలు అది తెలుసుకొని చంద్రబాబుకు బుద్ధి చెప్పాలన్నారు.

వెలుగోడులో టీడీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-వెలుగోడు : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి, ఎంపీ అభ్యర్థి బై రెడ్డి శబరికి అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం నాయకులు వెలుగోడులో ఇంటింటి ప్రచారం చేశారు. ఉమ్మడి మ్యానిఫెస్టో గురించి ప్రజలకు బుడ్డా రమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్‌రెడ్డి, ఎల్లాల సురేష్, మధు, బందెల యతీష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన రచయితలను ప్రోత్సహించడంలో అరసం ప్రముఖపాత్ర

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నూతన రచయితలను ప్రోత్సహించడంలో అరసం ప్రముఖ పాత్ర పోషిస్తుందని అరసం నాయకులు గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ఆధ్వర్యంలో ప్రథమ నగర మహాసభ జిల్లా అధ్యక్షుడు కలం ప్రహ్లాద్ అధ్యక్షతన స్థానిక ఎస్టీయూ భవన్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన జెవి కృష్ణయ్య, గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డిలు ప్రసంగిస్తూ అభ్యుదయ సాహిత్యాన్ని విస్తృతపరచడంలో నూతన రచయితలను ప్రోత్సహించడంలో అరసం ప్రముఖ పాత్ర పోషించడం అభినందించదగ్గ విషయమన్నారు. రచయితలు సామాజిక దృక్పథం కలిగి, ప్రజా సాహిత్యాన్ని సృష్టించడంతో అది నాలుగు కాలాల పాటు చరిత్రలో నిలుస్తుందని, దీనివల్ల సమాజానికి కొంత ప్రయోజనం చేకూరుతుందన్నారు.

పుస్తకావిష్కరణ : నేటి ఎన్నికల తీరుతెన్నులపై గుంటూరు జిల్లా శాఖ ప్రచురించిన ఎన్నికల భారతం అనే కవితా సంకలనాన్ని డాక్టర్ ఎం హరికిషన్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయురాలు రాణిలీలావతి ఈ పుస్తకాన్ని సమీక్షించారు. వీరు ప్రసంగిస్తూ ఎన్నికల నేపథ్యంలో వాటి తీరుతెన్నులను ప్రతిబింబించే విధంగా కవులకు పోటీలు నిర్వహించి, ఉత్తమ కవితలను ఎంపిక చేసి, ఒక సంకలనంగా తీసుకొని రావడానికి అరసం రాష్ట్ర శాఖ చేసిన కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. డా. చిన్నావుల వెంకట రాజారెడ్డి, డా.హనుమంతప్ప, నవలా రచయిత అజీజ్‌లు మాట్లాడుతూ అరసం నగర ప్రథమ మహాసభల సందర్భంగా మేము అరసంలో భాగస్వాములై వారు చేసే కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని తద్వారా అభ్యుదయ సాహిత్య వికాసానికి తోడ్పడుతామని అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమౌళిని ఆలపించిన ఎన్నికల గేయం అందరిని ఆకట్టుకున్నది. ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి పుల్లా రామాంజనేయులు ,కేసి మల్లికార్జున ,హసీనాబీ సయ్యద్ జహీర్ అహ్మద్, ప్రమోద్ చక్రవర్తి, రాజా రమేష్, సఫారే ప్రకాష్‌లు నాయకత్వం వహించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: అగ్ని ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి పర్చేజ్, మెటీరియల్ మేనేజ్మెంట్, సివిల్, కార్పొరేట్ కార్యాలయం జనరల్ మేనేజర్ వెంకటా చలపతి ఆదేశించారు. శుక్రవారం ఆయన బళ్ళారి రోడ్డులోని ఏపీఎస్పీడీసీఎల్ జిల్లా విద్యుత్ స్టోర్ నందు జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశంను (నష్టం సుమారు రూ.16 లక్షలు) పరిశీలించారు.స్టోర్ నిర్వహణ, భవిష్యత్తులో అగ్నిప్రమాద నివారణకు సంబంధించి ఆయన స్టోర్ అధికారులు, యంత్రాంగానికి మెలకువలు, సూచనలు చేశారు.

సామాన్యుడిగా మీ ముందుకొస్తున్న ఆశీర్వదించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ అభ్యర్థి బరగోడ్ల హుస్సేన్ బాష అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామలక్ష్మి కొట్టాల, పాలసాగరం, మంగలి కాలని తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశములో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తెచ్చుకొని,రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసుకుందామని తెలియపరిచారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టో లో ప్రతి పేద మహిళకు ఏడాదికి రూ.లక్ష బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని, రైతులకు సంబంధించిన రూ.2 లక్షల రుణమాఫీ,వంట గ్యాస్ సిలిండర్ కేవలం రూ.500లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్టానికి ప్రత్యేక హెూదా పైనే పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ల మండలం అధ్యక్షులు లక్ష్మి నరసింహుడు,రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి వేస్లీ, డీసీసీ కార్యదర్శి మహబూబ్ బాష, టౌన్ అధ్యక్షులు చాంద్ బాషా, ఉయ్యాలవాడ మండలం అధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో ప్రతి నాయకులు ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని నంద్యాల పార్లమెంటు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పారుమంచాలలో నాయకులు వెంకటరమణారెడ్డి, శివరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్‌ల ఆధ్వర్యంలో మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు ఎన్నికల శంకరావం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా రోడ్ షో నిర్వహించి విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మన ప్రాంతానికి కియా లాంటి పరిశ్రమలు మరిన్ని రావాలన్నా నియోజవర్గంలో అసంపూర్తి రిజర్వాయర్ లాంటి ప్రాజెక్టులు మరింత అభివృద్ధి చేసేందుకు మరిన్ని పరిశ్రమలు రావాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరీశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బండి జయరాజు, సంపత్ కుమార్ యాదవ్, రమణారెడ్డి, శ్రీనివాసులు, బాలమద్దిలేటి, రవికాంత్ యాదవ్, వడ్డే శంకర్, మన్సూర్, హుసేనయ్య, షాలు, గ్రామ నాయకులు, శేఖర్, బాలరాజు, మద్దిలేటి, రాజు, తెలుగు పెద్దన్న, రమణ, రంగయ్య, ఖాదరవల్లి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి బీవీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఎమ్మిగనూరు ఉమ్మడి అభ్యర్థి బీవీ జయ నాగేశ్వర రెడ్డి గెలుపుకు టీడీపీ, జనసేన,బీజేపీ పార్టీలకు చెందిన ప్రతి కార్యకర్త ఐక్యతతో కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి పార్టీల నాయకులు బేతాళ బడేసా, యన్‌వి రామంజి **నేయులు,** గానిగ బాషా, షేక్షవలి మహేష్ తెలిపారు,శుక్రవారం జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గోనెగండ్ల లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఎవరు పడితే వారు జనసేన పార్టీ నాయకులని చెప్పుకుంటూ వారి స్వలాభం కోసం ఇతర పార్టీలలో చేరుతున్నట్లు ప్రజలను జనసేన కార్యకర్తలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారి కుటిల రాజకీయాన్ని తరిమికొట్టి మేమంతా ఒక్కటే అనే నినాదంతో ప్రజలతో మమేకమై బీవీ గెలుపు కోసం పనిచేస్తామన్నారు. అధికార పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఏవిధంగా ఉమ్మడి పార్టీల ఓట్లు చిల్చాలి అనే పనిలో వారు పూర్తిగా నిమగ్నమై కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపారని వాటిని బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీకి ఓటమి తప్పదని డబ్బులు ఎరవేసి వలసలను ప్రోత్సహిస్తున్నా ఓటమి భయం మాత్రం వెంటాడుతునే ఉందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో అధికారం కూటమిదే ఎమ్మిగనూరులో విజయం బీవీ జయ నాగేశ్వర రెడ్డి దే అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డీలర్ ఫక్రుద్దీన్, రహంతుల్లా, జనసేన నాయకులు, మాలిక్, ఖాసిం సాహెబ్, సుభాన్, ఇస్మాయిల్, దూద్ పీరా, బీజేపీ నాయకులు, మహేష్, మునిస్వామిగౌడ్, పాల్గొన్నారు.

వైసీపీ గెలుపు అభివృద్ధికి మలుపు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: అధికారపార్టీ వైసీపీని మరోసారి గెలిపించుకుంటే

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ ఆ పార్టీ నాయకులు సిద్ధార్థరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలం లోని బోడెమ్మనూరు, పుచ్చకాయలపల్లె గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పోచా వెంకటరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి, ముస్నాని శివానందరెడ్డి, కొట్టాల భాస్కర్ రెడ్డి, చెన్నూరు భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ విస్తృతస్థాయి ప్రచారం

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో విస్తృత స్థాయి ప్రచారం చేపట్టిన బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె చంద్రశేఖర్. ఆయన ఇంటింటికి తిరుగుతూ బహుజన సమాజ్ పార్టీ బడుగు బలహీన ప్రజల పార్టీ మా పార్టీని 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేసి వేయించి గెలిపించండి అంటూ ప్రజలను ఆయన కోరారు అంతేకాకుండా మా పార్టీ గెలిస్తే మేము ఎల్లవేళలా ప్రజల వెంట ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వాటిని వెంటనే పరిష్కరిస్తూ వారి కోసమే పాటుపడతామంటూ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి మండల ఇంచార్జ్ లక్ష్మి, చంద్రకళ, హరికృష్ణ, మహేష్, రాజశేఖర్, రమేష్, రాఘవతదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రైతులకు పెనుశాపం - టీడీపీ అభ్యర్థి కోట్ల

విశాలాంధ్ర -డోన్: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రైతుల భూములను కాజేయడానికి పన్నాగం పన్నిందని అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ (భూ హక్కు చట్టం) అమలు చేస్తోందని డోన్ బిజెపి, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎద్దుపెంట, తాడూరు, అనుంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ రైతులపై ప్రభుత్వం భూ హక్కు చట్టాన్ని రుద్దుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలోని భూములను స్వాధీనం చేసుకోవాడానికి అన్నట్లుగా భూములను సర్వే చేసి ఆయన బొమ్మతో కూడిన రాళ్లను పాతుకోవడం, పట్టాదారు పాసు పుస్తకాలపై తన ఫోటో ముద్రించడం వంటి చర్యలు చేపట్టాడని ఆయన ఆరోపించారు. ఇకనైనా రైతులు జాగ్రత్త పడి వైసీపీని ఓడిరచకపోతే మరో అయిదేళ్లలో రైతుల భూమి మొత్తం వైసీపీ నేతల ఖాతాలో చేరుతుందని కోట్ల స్పష్టం చేశారు. అప్పుల కోసం ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టారని ఆయన మళ్లీ గెలిస్తే సంక్షేమ పథకాల కోసం ప్రైవేటు ఆస్తులు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం వస్తే భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మూడు మండలాల్లో సాగు, తాగు నీటికి శాస్వత పరిష్కారం చూపుతానని ఆయన ప్రజలకు వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే గ్రామాలు వికసిస్తాయని ఆయన తెలిపారు. డోన్ నియోజకవర్గం నుంచి తనను నంద్యాల ఎంపిగా బైరెడ్డి శబరిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎద్దుపెంట గ్రామానికి చెందిన కొంత మంది టీడీపీ లో చేరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ శేషఫణి గౌడ్, టీడీపీ మండల అధ్యక్షులు శీను యాదవ్, బీజేపీ నాయకులు మహారాజ్, జనసేన బ్రహ్మం, ఎద్దుపెంట మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మల్లేశ్వరయ్య, నాగేశ్వర,పెద్దన్న, నాగప్ప,అనుంపల్లి నాయకులు రంగనాయకులు, ఈశ్వరయ్య, సుంకన్న, నరసింహుడు, మద్దిలేటి, వెంకటేష్, శ్యామరాజు, తాదూర్ రమణయ్య, వీరాంజి నేయులు, రంగనాథం, జయరాముడు, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలగటూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేస్తామని మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల పరిధిలోని వెలగటూరు, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల్లో శుక్రవారం ప్రజాగళం కార్యక్రమం లో బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలు పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచింది వైసీపీ ప్రభుత్వం, ప్రతి పథకానికి అనేక నిబంధనలతో ప్రజలను వంచించింది వైసీపీ ప్రభుత్వం అని మండిపడ్డారు.ఐదు ఏళ్లుగా అక్రమ కేసులతో, రెచ్చగొట్టడమే తమ కర్తవ్యంగా వైసీపీ నాయకుల ప్రవర్తించారు. బటన్ నొక్కుతా అంటూ దమ్మి బటన్ నొక్కాడు గడిచిన ఐదు ఏళ్లుగా. ఎన్నికల ముందు మద్య నిషేధం అంటూ మహిళలను దారుణంగా మోసం చేసాడు. మద్యం నిషేధం చేశాకే ఓటు అడుగుతా అని ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని అడుగుతారు వైసీపీ నాయకులు అని ప్రశ్నించారు. వెలగటూరు కు లిఫ్ట్ ఇరిగేషన్ కట్టిస్తా అని మాట తప్పిన అసమర్థుడు కాటసాని, టీడీపీ ప్రభుత్వ హయాంలో 5 చెక్ డామ్లు కట్టించి రైతులకు నీరు ఘనత టీడీపీ ప్రభుత్వానిది అని అన్నారు. చంద్రబాబు పెద్దకొప్పేర్ల ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తాము అని హామీ ఇచ్చారు, ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాము. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పొలాలకు వెళ్లే దారులను గ్రావెల్ రోడ్ వేస్తామని హామీ ఇచ్చారు. వెలగటూరులో ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పొలాలకు వెళ్లే మాల వాగు దారి, అడ్డదోవ దారులను గ్రావెల్ రోడ్ వేపిస్తా అన్నారు, ఇంకా జమాలయ్య, ఎస్సీ కాలనీలో, స్మశాన వాటిక దగ్గర మిగిలిన సీసీ రోడ్స్ వేసి పూర్తి చేస్తా అన్నారు.

అవుకును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-అవుకు : మండల కేంద్రమైన అవుకును ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని టీడీపీ అభ్యర్థి బీసీ కూతురు మనో రామారెడ్డి, కోడలు క్షీరారెడ్డిలు పేర్కొన్నారు. అవుకులో తెలుగు దేశం నాయకులు చల్లా విజయ భాస్కర్‌రెడ్డి, మోట్ల రామిరెడ్డి, ఉగ్రసేనా రెడ్డి, మౌర్యనాథ్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచార నిర్వహించారు. అవుకులోని మార్కెట్ వీధి, చిన్నపురెడ్డి కాలనీ, కోటావీధి, తేరువీధి, బస్టాండ్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో చల్లా రాజ్యలక్ష్మి, మోట్ల లావణ్య, బత్తిని మద్దిలేటి గౌడ్, వెంకటరమణ నాయక్, మద్దిలేటి, వెంకట్ నాయక్, అరుణ్ నాయక్, తెలుగుదేశం, కార్యకర్తలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

వెంకోబరావుకు సమూచిత స్థానం

విశాలాంధ్ర-డోన్: వైసీపీ నేత వెంకోబరావు శుక్రవారం టీడీపీ లో చేరారు. వెంకోబరావుకు చనుగొండ్ల తో పాటు ఇందిరాంపల్లి గ్రామంలో మంచి పట్టు ఉంది. అయితే వైసీపీ విధానాలు నచ్చక శుక్రవారం టీడీపీ అభ్యర్థి కోట్ల సమక్షంలో ఆయన సోదరులు,అనుచర ఘనముతోదాదాపు 150 కుటుంబాలతో చేరారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనకు ఎక్కడ సీటు లభించక డోన్ కు వచ్చానని విష ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. తనకు కర్నూలు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని కోరిక ఉన్నప్పటికీ అక్కడ బీసీ అభ్యర్థికి టికెట్ కేటాయించాలన్న పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ తాను మనసు మార్చుకున్నట్లు తెలిపారు. డోన్ నియోజకవర్గంలో బుగ్గనకు ధీటైన అభ్యర్థి తానేనని గుర్తించి పార్టీ ఆదేశించడంతో ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు వివరించారు. తనకు అన్ని కులాలు ఒకటేనని అందరూ తనని ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

వైసీపీకి ఓటేసి గెలిపించండి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైసీపీకు ఓటు వేసి గెలిపించాలనీ నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్‌రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు గంగుల సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పాతబస్టాండ్, ఎస్సీ కాలనీ, కందుకూరు రోడ్డు, ఆచారి కాలనీలలో శుక్రవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయ న్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, ఎంపీ అభ్యర్థి పోచాబ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, సిద్ధంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రామచంద్రారెడ్డి, సింగం వెంకటేశ్వరరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, ఎద్దుల డానియల్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి- భూమా కిషోర్ రెడ్డి

విశాలాంధ్ర-రుద్రవరం : మండల పరిధిలోని డి కొట్టాల గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన తలపురి రఘురామిరెడ్డి, పగిడాల వీరారెడ్డి, పీక్కిలి సూరి, మంగలి నారాయణ, మంగలి నరేష్ మంగలి నరసింహ, యర్రం నరసింహ రెడ్డి, పిక్కిలి దస్తగిరి, గారితో పాటు 10 కుటుంబాలకు చెందినవారికి వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటి ప్రచార నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గంధం భాస్కర్ రెడ్డి, అంబటి మహేశ్వర రెడ్డి, భూమా వీరభద్ర రెడ్డి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి-డా. పులి శ్రీలతరెడ్డి

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పగిడ్యాల రోడ్డు బైరెడ్డి నగర్ 24,3వ వార్డుల నందు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్ తరపున ఆయన సతీమణి డాక్టర్ పులి శ్రీలత రెడ్డి, మేన కోడలు పులి వందనా రెడ్డి,గడప గడపకు వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులుగా ప్రజలకు మంచి సేవలు అందించిన డాక్టర్ దార సుధీర్ నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సంక్షేమాభివృద్ధిలో 99% హామీలు అమలు చేసిన ఏకైక సీయం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.మీ అందరి సహకారంతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.

పోస్టల్ బ్యాలెట్స్‌పై వెలగపూడిలో సమావేశం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్తు: కర్నూల్ పోస్టల్ బ్యాలెట్ సంబంధించి సెంట్రల్ ఎక్సైజ్ పేస్టు ప్రోగ్రాం వెలగపూడి సెంటర్లోని బ్లాక్ వన్‌లో జరిగిందని, ఈ కార్యక్రమానికి 26 జిల్లాల నుంచి వచ్చిన పోస్టల్ బ్యాలెట్ మండల అధికారులు వారికి సంబంధించిన తమతమ వేరే జిల్లాలకు సంబంధించినట పోస్ట్‌బ్యాలెట్లు పత్రాలు మార్చుకోవడం జరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. వీరితోపాటు ఈ కార్యక్రమానికి పీడీ మైండ్ సెంట్రల్ రాజశేఖర్ డీఆర్డీఏ పీడీ సలాం భాష సిబ్బంది పాల్గొన్నారు.

కాటసాని చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి

విశాలాంధ్ర-బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీసి జనార్దన్ రెడ్డికి మద్దతుగా తమ్మడపల్లె ,జంబులదిన్నె గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు నాగమద్దిలేటి, శ్రీకాంత్, మహేంద్ర, చంద్ర, శేషు,సుధాకర్, గుండ్ర మద్దిలేటి,గుండ్ర గోపాల్,రామకృష్ణ,బోయ సూరి, మధు, కమతం కుమార్,మనోహర్ రెడ్డి,కోడి రామకృష్ణ తదితర 50 కుటుంబాలు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు, బనగానపల్లె నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే బీసీ జనార్దన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బీసీని గెలిపించండి

ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించాలని సర్పంచు తులసిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో మిట్టపల్లిలో తులసిరెడ్డి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే బీసీ జనార్ధన్‌రెడ్డికే సాధ్యమన్నారు.కార్యక్రమంలో మహా నందిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు శుక్రవారం సాయంత్రం ఆచారి కాలనీలో బూత్‌కన్వీనర్ రామాచారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి లను గెలిపించాలని ఓటర్లను కోరారు.బూత్ కమిటీ మెంబర్స్ కృష్ణమాచారి, గోపాలచారి, వేణుగోపాల్, పృథ్వి, ప్రసాద్ ఆచారి, మనోహర్ ఆచారి, విజయ్ కుమార్ ఆచారి, దేవా, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి బుడ్డాను గెలిపించండి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించా లని టీడీపీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలో 15 వార్డు 60 బూత్ ఇంటింటి ప్రచారం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, వైసీపీ ప్రభుత్వంలో ఏమీ అభివృద్ధి జరగలేదని వాపోయారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

విశాలాంధ్ర- రుద్రవరం : వైసీపీ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, గంగుల సారిక రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఆలమూరు గ్రామంలో వారు భారీ ఎత్తున వైసీపీ శ్రేణులతో కలిసి వైసీపీ ఎంపీ ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించేందుకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.